క్లుప్తంగా

వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

హుజూరాబాద్: పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐ రమేశ్ వాహనాలను తనిఖీ చేశారు. ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

ఎన్నికల దృష్ట్యా నేరచరిత్ర కలిగిన ఎనిమిది మంది నేరస్తులను తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు.

హుజురాబాద్‌రూరల్: మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. హుజూరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్‌బాబు, హుజూరాబాద్ ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్‌రెడ్డి వాహనాలను టౌన్ సీఐ బొల్లం రమేశ్ తనిఖీ చేశారు.

వీణవంక: మండలంలోని చల్లూరులో జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. పలు గ్రామాలకు చెందిన పదిమంది పాత నేరస్తులు, బెల్టుషాపు నిర్వాహకులను తహసీల్దార్ తిరుమల్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

జమ్మికుంటలో..

పట్టణంలోని మోత్కుల గూడెం చౌరస్తా వద్ద సీఐ రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ సూచించారు.

నేడు పలు గ్రామాల్లో ప్రచారం

వీణవంక: మండలంలోని భేతిగల్, కనపర్తి, నర్సింగాపూర్, వల్బాపూర్ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాడ వనమాల సాధవరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు భేతిగల్‌లో ప్రచారం ప్రారంభమవుతుందని పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

క్రీడల్లో రాణించే విద్యార్థులు చదువులోనూ ముందుంటారు



విజేతలకు షీల్డ్ అందజేస్తున్న హెచ్‌ఎం

సైదాపూర్: క్రీడల్లో రాణించే విద్యార్థులు చదువులోనూ ముందుంటారని మండల విద్యాధికారి కేవీ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆకునూర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అండర్ 14 విభాగంలో బాలబాలికలకు ఎస్‌జీఎఫ్ వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. బాలుర విభాగంలో ప్రథమ సిరిసిల్ల, ద్వితీయ జగిత్యాల, బాలికల విభాగంలో ప్రథమ సిరిసిల్ల, ద్వితీయ కరీంనగర్ జిల్లా జట్లు గెలుపొందాయి. వీరికి హెచ్‌ఎం రామస్వామి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై ఆరోగ్యం, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, సిరిసిల్ల కార్యదర్శి ప్రభాకర్, జగిత్యాల కార్యదర్శి రామ్‌నాయక్, టీజీ పేటా జిల్లా అధ్యక్షుడు సారయ్య, మండల కార్యదర్శి వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శ్రీను, హన్మంతు, శ్రీనివాసరావు, లక్ష్మణ్, విష్ణు, రమేశ్, రవీందర్, రూపారాణి చంద్రకళ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



పట్టుకున్న మద్యంతో ఎక్సైజ్ సిబ్బంది

జమ్మికుంట: అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ బుధవారం తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లి క్రాస్ వద్ద హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంకు చెందిన ముంజ యుగేందర్ ద్విచక్రవాహనంపై మద్యం బాటిళ్లను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. ఎస్సైలు రమాదేవి, కబీర్‌దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుళ్లు పెద్దన్న, శైలజ, పద్మావతి సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

శంకరపట్నం : ప్రజాగర్జనసభ కరపత్రాలను బుధవారం కేశవపట్నంలో అంబేడ్కర్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈనెల4న కరీంనగర్‌లో నిర్వహించే ప్రజాగర్జనసభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు సతీశ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలోసర్పంచ్ భద్రయ్య, నాయకులు దేవునూరి కిష్టయ్య, అభిలాష్, తిరుపతి, అలీమ్, ఓదెలు, శంకర్, సాగర్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి
- 'జ్యోతిష్మతి'లో పీవో, ఏపీవోలకు శిక్షణ



చొప్పదండి : ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని మానకొండూర్, తిమ్మాపూర్, గన్నేరువరం, చిగురుమామిడి, శంకరపట్నం మండలాల పీవోలు, ఏపీవోలకు తిమ్మాపూర్ మండలకేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేయాలని సూచించా రు. ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్ట్రాంగ్ రూంల పరిశీలన

అనంతరం ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజకవర్గం స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, పార్కింగ్‌లను పరిశీలించారు. పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికలు ముగిసేవరకు జిల్లా నుంచి పంపించే ప్రతి నివేదికను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న బీఎస్‌ఎఫ్ సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి, జేసీ లక్ష్మీ కిరణ్, తహసీల్దార్లు కనకయ్య, అనుపమ రావు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, సెక్రెటరీ సుమిత్ సాయి రావు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

చొప్పదండి: ఈనెల 3 నుంచి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున రిటర్నింగ్ కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండిలోని రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాట్లతో పాటు, మండల పరిధిలోని ఆర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును అధికారులతో కలిసి పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియను మొత్తం రికార్డు చేయాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ జక్కని నరేందర్, సీఐ రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



ఆర్‌ఐకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని అన్నిగ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పూదరి రాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగినందున ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు తిరుపతి, మండల ప్రచార కార్యదర్శి బి. రాంబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు కె సంపత్‌రెడ్డి, ఎస్ రాజిరెడ్డి, ఆర్ సంపత్, వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా



సమ్మిరెడ్డి

జమ్మికుంట: పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు, నాయకుల అభిప్రాయానికి వ్యతిరేకంగా పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందున పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



చొప్పదండి : ధానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సీఈవో తిరుపతిరెడ్డి

చొప్పదండి: మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్టు, రుక్మాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి పీఏసీఎస్ సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ. 2,203, బీ గ్రేడ్‌కు రూ.2,183 పొందాలని కోరారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జిలు దూస మోహన్, కళ్లెం మహిపాల్ రెడ్డి, బడుగు రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెదిర, దేశరాజ్‌పల్లి, కిష్టాపూర్, పందికుంటపల్లి, షానగర్, కోరటపల్లి, రామడుగు, దత్తోజీపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో బుధవారం రామడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి ప్రియదర్శిని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సహకారశాఖ నోడల్ అధికారి ఎండీ జలాలొద్దీన్, ప్యాక్స్ కార్యదర్శి మల్లేశం, ఏఈవో సంపత్, రైతులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సర్టిఫికెట్లు, మెడల్స్‌తో పాఠశాల విద్యార్థుల

చిగురుమామిడి: మండలకేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గతనెల 4న పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యర్థాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించేందుక ఐదు అలవాట్లు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు టాటా సంస్థ ప్రతినిధులు కిరణ్, మనోజ్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను బుధవారం అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦కార్యవర్గం ఎన్నిక

ఇల్లందకుంట: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నూతన మండల కమిటీని నియోజకవర్గ కోశాధికారి పైడిపెల్లి వీరస్వామి గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోటపోతుల దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా కంచర్ల రవి బొంగోని రమేశ్, ప్రధాన కార్యదర్శిగా తోడేటి జితేందర్, కార్యదర్శులుగా బొమ్మ మల్లయ్య, సూర్యం, కోశాధికారిగా ఆరెల్లి తిరుపతి, మడిపల్లి రాములు, మోట పోతులరాము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగోని పెద రాజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొముర‌య్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బుర్ర నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు రాజారాం గౌడ్, ఉపాధ్యక్షుడు దాసరి ఐలయ్యగౌడ్, వివిధ సొసైటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

✦పరామర్శ

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లి గ్రామానికి చెందిన బడుగు శివగణేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి బుధవారం శివగణేశ్‌ను పరామర్శించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కలిగేటి లక్ష్మణ్, తదితరులున్నారు.

✦ఆస్పత్రికి తరలింపు

హుజురాబాద్‌రూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అంబులెన్స్‌లో తరలించి మానవత్వం చాటుకున్నారు. బుధవారం కేశవపట్నం మండలకేంద్రానికి చెందిన రాజు అనే చిరు వ్యాపారి తన ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్‌కు పని నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా మండలంలోని సింగాపూర్‌లోని కిట్స్ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ వాహనాన్ని రోడ్డుపక్కన ఆపి క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు

✦బాధిత కుటుంబానికి పరామర్శ

ఇల్లందకుంట: మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శనిగరపు రాములు అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గన్నేరువరం: ఎన్నికల నియమావళిని పాటించాలని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లిలో బుధవారం ఎస్సై చందా నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగహన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, ప్రజల సమన్వయంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కుపై అవగహన పెంచుకోవాలన్నారు.

ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం



గ్యారంటీ కార్డులు అందిస్తున్న నాయకులు

శంకరపట్నం: అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మండల అధ్యక్షుడు బస్వయ్య అన్నారు. మండలంలోని కేశవపట్నం, గద్దపాక, మొలంగూర్ గ్రామాల్లో బుధవారం ఇంటింటా ఆరు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంతోష్, తిరుపతిరెడ్డి, రమేశ్, తిరుపతి, ఇసామొద్దీన్, ప్రవీణ్, ప్రశాంత్, శ్రీనివాస్, సాగర్ తదితరులుఉన్నారు.

దివ్యాంగుడికి చేయూత



కిరాణ దుకాణాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

రామడుగు: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు పాతగంటి చంద్రశేఖర్‌కు ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవాసంస్థ హోప ఫర్ స్పందనకు చెందిన ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహం, సుష్మదీప్తి రూ.లక్షా 30 వేలతో కిరాణ షాపును ఏర్పాటు చేసి బుధవారం దివ్యాంగుడికి అందజేశారు. కిరాణ దుకాణాన్ని రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గజ్జెల అశోక్ ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, మహేశ్, ప్రణయ్, పాల్గొన్నారు.

బీరువా అందజేత

జమ్మికుంట: మండలంలోని కోరపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రానికి పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ రూ.7వేల విలువగల బీరువాను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు రవిగౌడ్, శ్రీనివాస్ యాదవ్, బుచ్చయ్య, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, కొత్తగట్టు వసంత, తదితరులు పాల్గొన్నారు.

18న మాదిగల విశ్వరూప మహాసభ

రామడుగు: హైదరాబాద్‌లో ఈనెల 18న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్ కోరారు. బుధవారం మండలకేంద్రంలోని ఆయన మాట్లాడారు. 3న హలో మాదిగ.. చలో రామడుగు కార్యక్రమం నిర్వహిస్తామని, కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరవుతారన్నారు. మాదిగలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

10 మంది బైండోవర్

జమ్మికుంట: 10 మందిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ రజని ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ బార్పటి రమేశ్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన 10 మంది డీజే నిర్వాహకులను ఎన్నికల నియమావళిలో భాగంగా ముందుస్తుగా బైండోవర్ చేసినట్లు వివరించారు.

రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



బోర్నపల్లిలో మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్/హుజూరాబాద్‌రూరల్ : రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సూపర్ బజార్ రోడ్డు, బోర్నపల్లి, మండలంలోని ధర్మరాజుపల్లి, కందుగుల, కనుకులగిద్దె గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణను మరింత అభివృద్ధి చేయాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు.

కౌశిక్ రెడ్డికి మద్దతుగా ప్రచారం..

పట్టణంలోని పలు ఏరియాల్లో ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి షాలిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశమిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందరన్నారు. కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి, సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, సర్పంచులు లక్ష్మారెడ్డి , ప్రభావతి, జెడ్పీటీసీ బక్కారెడ్డి, ఉప సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

హారతి ఇచ్చి..స్వాగతం పలికి

వీణవంక: హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని స్వగ్రామమైన వీణవంక నుంచి భారీ కాన్వాయ్‌తో వెళ్లి కమలాపూర్‌లో ప్రారంభించారు. అంతకుముందు కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి మంగళహారతి ఇచ్చి బొట్టుపెట్టి స్వాగతం పలికారు. తాను భర్తకు తోడుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

జంగ్ తెలంగాణ



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలయ్యాయని, మళ్లీ అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్, తెల్లరే షన్ కార్డున్న పేద రైతుబీమా తరహాలో రూ.5లక్షల బీమా అందించనున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని తాడిజర్రి, రంగరావుపల్లి, గోపాల్‌రావుపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే రవిశంకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



కాంగ్రెస్‌లో చేరినవారితో వొడితెల ప్రణవ్

హుజూరాబాద్: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని బోర్నపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నాంపెల్లి శ్రీనివాస్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వడ్డెపల్లి వెంకటేశ్వర్లు, వేముగంటి రవీందర్, సింగిల్‌విండో డైరెక్టర్ మాసాడి సంపత్ రావు, కేశబోయిన రవి, కొడగాని రాజన్న తదితరులున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల తిరుపతి, శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా



పార్టీలోకి చేరిన వారితో మేడిపల్లి సత్యం

రామడుగు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. మండలకేంద్రంలో బుధవారం గడపగడపకూ కాంగ్రెస్‌లో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కోరటపల్లి, లక్ష్మీపూర్, రామడుగు గ్రామాలకు చెందిన 300 మంది పలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, బీసీసెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, నాయకులు కోల రమేశ్, శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, శంకర్, నర్సింగం, రాములు, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

కాట్నపల్లిలో బీఆర్‌ఎస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చొప్పదండి: మండలంలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని ఆరోవార్డులో కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు శివ గణేశ్ ఆలయంలో పూజలు చేసి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం ప్రారంభించారు. నాయకులు, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

హుజూరాబాద్ : హుజూరాబాద్‌ను కేంద్రంగా పీవీ పేరిట జిల్లాను ఏర్పాటు చేయాలంటూ పట్టణంలో పీవీ హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ హుజూరాబాద్ చుట్టూ ఉన్న 14 మండలాలను కలుపుకొని జిల్లాగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, వెంకటరాజం, రత్నం, రవీందర్, పలకల ఈశ్వర్ రెడ్డి, బాణాల శ్యాంసుందర్, కాసు ఐలయ్య, పులి జగన్నాథం, తడికమళ్ల శేఖర్, వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య తదితరులున్నారు.